క్లుప్తంగా

ఇంటింటా పింఛన్ల పంపిణీ


తూర్పులక్ష్మీపురంలో పింఛన్లు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నేత సత్యవతి, వలంటీర్లు

ఏలేశ్వరం: నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం పింఛన్ల పంపిణీ జోరుగా సాగింది. తెలవారుజాము నుంచి పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది. మండలంలోని 90శాతం వరకూ పింఛన్ల పంపిణీ పూర్తయింది. ప్రస్తుతం నియోజవర్గంలో 24 వేలకు పైగా వృద్ధాప్య, వితంతవు, వికలాంగ పింఛన్లు అందజేస్తున్నారు. తూర్పులక్ష్మీపురంలో వైఎస్సార్ సీపీ నేత, మాజీ సర్పంచ్ యిజనగిరి సత్యవతి ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు సమక్షంలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. భద్రవరంలో సర్పంచ్ కూనపురెడ్డి సుబ్బారావు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తుని: విద్యుత్ లైన్ల మరమ్మతులు కారణంగా వీరవరపుపేట 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని పట్టణంలో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఈఈ కె.రత్నాలరావు గురువారం ప్రకటనలో తెలిపారు. వీరవరపుపేట, పరదేశమ్మ లేఅవుట్, కొత్త సూరవరం, కొబ్బరితోట, గవరపేట, ఇసకలపేట, పాత బజారు, ఆర్‌కేకాలనీ, ఉప్పరగుడెం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

రౌతులపూడిలో..

రౌతులపూడి: వార్షిక మరమ్మతుల జరుగుతుండడంతో రౌతులపూడి 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుంచి 11 గంటలు వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు జగ్గంపేట ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రత్నాలరావు తెలిపారు. .

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 29 మంది ఎంపిక


ఇంటర్వ్యూల్లో ఎంపికైన విద్యార్థులు

తుని: శ్రీప్రకాష్ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 29 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ కె.వీర్రాజు గురువారం తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఎంఎస్ఎన్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు 100 మంది హాజరు కాగా 29 మందిని ల్యాబ్స్ ప్రతినిధి కిరణ్‌కుమార్ ఎంపిక చేశారన్నారు. వీరందరికి హైదరాబాద్‌లో జూనియర్ ఎగ్జిక్యూటివ్‌లుగా విధులు నిర్వహిస్తారన్నారు. విద్యాసంస్థల అధినేత సీహెచ్‌వీకే నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్‌ప్రకాష్ అభినందించారు.

'ఆదర్శ' ఇంటర్మీడియెట్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

తుని రూరల్: హంసవరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆదర్శ విద్యాలయం (ఏపీఎంఎస్)లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఈ నెల 7వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎ.పద్మజ గురువారం ఒక ప్రకటనలో కోరారు. 2023–24 విద్యా సంవత్సరానికి ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో చేరవచ్చన్నారు. ఆంగ్లమాధ్యమంలో విద్యాబోధన ఉంటుందన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులన్నారు. నెట్ బ్యాంకింగ్ ద్వారా దరఖాస్తు రుసుం ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్‌లు రూ.200, ఎస్టీ, ఎస్సీలు రూ.150 చెల్లించి, జనరల్ నంబరు పొందాలన్నారు. జనరల్ నంబరు ఆధారంగా ఏపీఎంఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇఎన్ లేదా సీఎస్ఈ.ఏపీ.జీఓవీ.ఇఎన్ వెబ్‌సైట్లలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలను కళాశాల పనివేళల్లో తెలుసుకోవచ్చన్నారు.

మహిళల రక్షణకు వారధి దోహదం


సదస్సులో మాట్లాడుతున్న సీఐ నాగ దుర్గారావు

తుని: మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన వారధి కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తుని పట్టణ సీఐ ఎం.నాగ దుర్గారావు కోరారు. గురువారం సాయంత్రం అమ్మాజీపేట సచివాలయంలో వైఎస్సార్ సీపీ తుని పట్టణశాఖ పార్టీ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్ ఆధ్వర్యంలో వారధి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ నాగ దుర్గారావు మాట్లాడారు. కౌన్సిలర్ వాసంశెట్టి శ్రీను, మాజీ కౌన్సిలర్ గోవిందరాజులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దండెం నాగు, పిల్యాణం నూకరాజు, సచివాలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకు సంక్షేమ పథకాలు

- రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా
- అల్లిపూడి–1, 2 సచివాలయాలు ప్రారంభం


పీఏసీఎస్ భవనానికి శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా

కోటనందూరు: సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. గురువారం అల్లిపూడిలో రూ.80 లక్షలతో నూతనంగా నిర్మించిన అల్లిపూడి-1, 2 సచివాలయాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ మండల కన్వీనరు చింతకాయల చినబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ సామాన్యుడికి ఎంతో దూరంగా ఉండే ప్రభుత్వ వ్యవస్థలను గ్రామస్థాయికి చేర్చి అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నారన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగే అవసరం లేకుండా సచివాలయ వ్యవస్థకు అనుసంధానంగా గ్రామ వలంటీర్లను ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలన్నింటినీ గడప గడపకూ చేరుస్తున్నారన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థలను మరింత బలోపేతం చేసేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అధునాతన సౌకర్యాలతో నూతన సచివాలయ భవనాల ఏర్పాటు శరవేగంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లగుడు శ్రీనివాసు, అగ్రికల్చరల్ అడ్వైజరీ బోర్డ్ రాష్ట్ర డైరెక్టర్ లంక ప్రసాద్, సొసైటీ చైర్మన్ గొర్లి రామచంద్రరావు, లోవదేవస్థానం చైర్మన్ గొర్లి అచ్చియ్యనాయుడు, మాజీ చైర్మన్లు లాలం బాబ్జీ, బొగు ఉమారావు, సర్పంచ్ తరిపే చినతల్లి, ఎంపీటీసీ నెమ్మాది నాగమణి, ఎంపీడీఓ సుబ్రహ్మణ్య శర్మ, తహసీల్దార్ ఎల్ శివకుమార్, ఈఓపీఆర్డీ అరుణ్‌కుమార్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ భవనానికి మంత్రి భూమిపూజ

తుని రూరల్: ఎస్ఎన్ పట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) నూతన భవన నిర్మాణానికి రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. గురువారం తేటగుంటలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ ఆకుల వీర్రాజు, డైరెక్టర్ పోలిశెట్టి సోమరాజు, సీఈఓ నరసింహమూర్తి, పెరిక డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం గంగాభవానితో కలసి మంత్రి రాజా శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రూ.49.40 లక్షలతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. ఈ భవన నిర్మాణం పూర్తయితే దశాబ్దాలుగా అద్దె భవనంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎస్ఎన్ పట్నం (తేటగుంట) పీఏసీఎస్‌కు సొంతగూడు ఏర్పడినట్టువుతుంది. పీఏసీఎస్ చైర్మన్ గుండుబిల్లి వెంకటరమణ, తుని మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాంబాబురాజు, ఎంపీపీ బొప్పన రాము, సర్పంచ్ నాగరాజు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతల రమణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మగ బిడ్డకు జన్మనిచ్చిన మతిస్థిమితం లేని మహిళ


గోకవరం ప్రభుత్వాస్పత్రిలో తల్లీబిడ్డలతో వైద్య సిబ్బంది

గోకవరం: స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ఓ మతిస్థిమితం లేని మహిళ మగ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి మతిస్థిమితం లేని మహిళ పురుటి నొప్పులతో ఆస్పత్రి ఆవరణలో ఏడుస్తూ కనిపించడంతో స్టాఫ్ నర్సు ప్రశాంతి, స్వీపర్ మిరప పాప ఆమెను ఆస్పత్రిలో చేర్చారు. తెల్లవారుజామున ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. దీనిపై ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ వనజాకుమారి మాట్లాడుతూ తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారన్నారు. సదరు మహిళ దేవీపట్నం మండలం సీతారం గ్రామ మహిళగా గుర్తించారు. బుధవారం ఆమెను వైద్య పరీక్షల కోసం రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తీసుకువెళ్లగా మతిస్థిమితం లేకపోవడంతో అక్కడి నుంచి గోకవరం వచ్చిందన్నారు. మహిళకు పురుడుపోసిన సిబ్బందిని వైద్యాధికారి, ఇతర సిబ్బంది అభినందించారు.

అభివృద్ధి, సంక్షేమమే జగన్ లక్ష్యం

- ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్
- ప్రత్తిపాడులో గడప గడపకూ మన ప్రభుత్వం


ప్రత్తిపాడులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణ చంద్ర ప్రసాద్

ప్రత్తిపాడు: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం సాయంత్రం ప్రత్తిపాడులోని 15వ వార్డులో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పర్వత ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు రెడ్నం వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జి.వెంకటరత్నం, వైఎస్సార్ సీపీ నాయకులు ఆకుల వీరబాబు, చెలంకూరి రాజబాబు, గోళ్ల జయశేఖర్, మేడిబోయిన చంద్రశేఖర్, పినిశెట్టి ప్రకాష్, ఎంపీడీఓ వెంకటాచలం తదితరులుపాల్గొన్నారు.

ఎల్డర్లీ కేర్ టేకర్లగా ఉపాధి అవకాశాలు

తుని: వృద్ధ ఆశ్రమాలు, సంరక్షణాలయాల్లో వృద్ధులకు సేవలందిస్తూ వారికి రక్షణగా అంకిత భావంతో పనిచేసే యువతకు ఎల్డర్లీ కేర్‌టేకర్లగా ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరీష్ గురువారం తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న స్కిల్‌హబ్‌లో రిజిస్టర్ చేయించుకున్నవారికి ఎల్డర్లీ కేర్‌టేకర్ నాన్ క్లినికల్ పేరిట త్వరలో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. 18 నుంచి 35 ఏళ్ల వయస్సు కలిగి 5వ తరగతి చదువుకున్న 30 మంది యువతను తీసుకుంటామన్నారు. వీరికి రెండు నెలల పాటు శిక్షణ ఇచ్చిచ సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9949500473 నంబరును సంప్రదించొచ్చన్నారు.

కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- 30 వేల లీటర్ల మంచినీటి ట్యాంకు ప్రారంభం


ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

గోకవరం: ఆర్అండ్ఆర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్టు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. కృష్ణునిపాలెం పంచాయతీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీలో ఎంపీ నిధులతో నిర్మించిన 30 వేలు లీటర్ల సామర్థ్యం గల సత్యసాయి వాటర్ ట్యాంక్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి వసతికి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణునిపాలెం సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి సూరారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు గుల్లా ఏడుకొండలు, టౌన్ కన్వీనర్ చింతల అనిల్‌కుమార్, నాయకులు రౌతు జోగేశ్వరరావు, నందూరి గంగారావు, బద్దిరెడ్డి అప్పన్నదొర, ప్రసన్న, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ


బూరుగుపూడిలో అయ్యప్పస్వామిని దర్శించిన ఎమ్మెల్యే చంటిబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు

కిర్లంపూడి: బూరుగుపూడిలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో పాతంశెట్టి కృష్ణమూర్తి, సత్యవతి దంపతుల ఆధ్వర్యంలో గురువారం అయ్యప్పస్వామి విగ్రహంతోపాటు విఘ్నేశ్వర, కుమారస్వామి, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఈ మహోత్సవానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆయనతో పాటు ఎంపీపీ తోట రవి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు దోమాల గంగాధర్, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్, ఇళ్ళ అప్పారావు కాపు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద అన్నసం నిర్వహించారు.

గోకవరం: మండలంలోని పలు ఆలయాల్లో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణునిపాలెం పంచాయతీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గోకవరం శివారున నూతనంగా నిర్మించిన గ్రామదేవత గంగాలమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఆయన వెంట సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, మండల కన్వీనర్ పాటి రాంబాబు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి సూరారెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు గుల్లా ఏడుకొండలు, కృష్ణునిపాలెం సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి, టౌన్ కన్వీనర్ చింతల అనిల్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

జుడో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


కాట్రావులపల్లి జుడో క్రీడాకారులకు మెడల్స్ అందిస్తున్న జిల్లా జుడో సెక్రటరీ రమణ


జుడో పోటీల్లో మెడల్స్, ప్రశంసా పత్రాలతో లంపకలోవ కరాటే స్కూల్ విద్యార్థులు

ప్రత్తిపాడు: కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో మే 30, 31 తేదీల్లో ఒలింపిక్ అసోసియేషన్ పూర్వ తూర్పు గోదావరి జిల్లా స్థాయిలో నిర్వహించిన 12వ మినీ ఒలింపియాడ్ (అండర్ 14 బాలుర, బాలికల విభాగంలో) జుడో పోటీల్లో లంపకలోవ కరాటే స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. తమ కరాటే స్కూల్ నుంచి పోటీల్లో పాల్గొన్న 16 మందిలో ఆరుగురు ప్రథమ, ఇద్దరు ద్వితీయ, ఎనిమిది మంది తృతీయ స్థానాల్లో నిలిచారని కరాటే మాస్టార్ పి.బుజ్జి తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించిన వారిలో ఉత్తరకంచి ఆక్స్‌ఫర్డ్ పాఠశాలకు చెందిన ఆర్.నాగప్రభ, ఇ.సత్యహారిణి, ఎల్.ఐశ్వర్య, ఎస్.అంబిక, ఇ.బాబీ, లంపకలోవ జెడ్పీ హైస్కూల్ విద్యార్థి ఎస్.సంపత్ ఉన్నారు. ఆక్స్‌ఫర్డ్ పాఠశాలకు చెందిన ఇ.సాయి హర్ష, ఒమ్మంగి శ్రీభారతి విద్యా నికేతన్‌కు చెందిన డి.అరవింద్ ద్వితీయ (సిల్వర్ మెడల్) స్థానాలను గెలుచుకున్నారు. ఆక్స్‌ఫర్ పాఠశాల విద్యార్థులు ఇ.లలితా దేవి, బి.సత్య హర్షిణి, కె.లావణ్య, ఆర్.శివరామ్, టి.విజయకుమార్, శ్రీభారతి విద్యా నికేతన్‌కు చెందిన జి.హర్ష, ఎస్.ప్రవీణ్, రౌతుపాలెం యూపీ స్కూల్‌కు చెందిన కె మణికంఠలకు కాంస్య పతకాలు (తృతీయ స్థానం) గెలుచుకున్నారు. విజేతలకు సీటీసీ చైర్మన్ ముత్తా నవీన్, అధ్యక్షుడు ఎంఏడీన్, గేమ్ కన్వీనర్ టీవీవీ రమణ, కో ఆర్డినేటర్ కె.పద్మనాభం చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసాపత్రాలను అందుకున్నారని కరాటే మాస్టార్ పి.బుజ్జి తెలిపారు.

కాట్రావులపల్లి క్రీడాకారులకు జుడోలో పతకాలు

జగ్గంపేట: జిల్లాస్థాయి జుడో మినీ ఒలింపిక్స్‌లో పాల్గొని విజేతలుగా నిలిచిన జగ్గంపేట క్రీడాకారులకు గురువారం కాకినాడలో జరిగిన కార్యక్రమంలో పతకాలు, సర్టిఫికెట్లు అందచేశారు. కాకినాడలోని డీఎస్సీ గ్రౌండ్సులో జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో జిల్లా జుడో సెక్రటరీ టి.వెంకట రమణ క్రీడాకారులకు పతకాలు అందించారు. కాట్రావులపల్లి గ్రామానికి చెందిన జశ్వంత్‌కు గోల్డుమెడల్, ఎస్.కోమల సిల్వర్ మెడల్, పి.శ్రావణి సిల్వర్ మెడల్, పి.త్రిపుర సుందరి,కేవీవీ అలేఖ్య బ్రాంజి మెడల్, సాధించినట్టు కోచ్ కె.లోవరాజు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతోనే మలేరియా నివారణ


ఏవీ నగరంలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

తొండంగి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మలేరియాను నివారించవచ్చని వైద్యాధికారి డాక్టర్ పి.రవికుమార్ అన్నారు. మలేరియా మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఏవీ నగరంలో వైద్య సిబ్బంది మలేరియాపై అవగాహన ర్యాలీ చేశారు. మలేరియా వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భారతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ బహూకరణ


క్రికెట్ కిట్‌ను అందజేస్తున్న శ్రీనివాసరావు

ప్రత్తిపాడు రూరల్: రాచపల్లిలో గంగాలమ్మతల్లి గుడి వీధిలో బీసీ నేత గింజాల శ్రీనివాసరావు గురువారం యువతకు క్రికెట్ కిట్ బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడలతో శారీరకంగాను, మానసికంగా దృడంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఒమ్మి గంగరాజు, మదినే నూకరాజు, తాతబ్బాయి, రాజారావు, సీమాంధ్ర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మాతృభాషపై అభిమానం ఉండాలి

ఏలేశ్వరం: మాతృభాషపై ప్రత్యేక అభిమానం ఉండాలని రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఏబీవీ ప్రసాద్ అన్నారు. గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా లైబ్రేరియన్ కవికొండల సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయంలో మాతృభాషపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు మాతృభాషపై పట్టు సాధించాలన్నారు. మాతృభాష తల్లిలాంటిదన్నారు. అనంతరం విద్యార్థులచే దేశభక్తి గీతాలు ఆలపించారు.

నిందితుల కోసం పోలీసుల వేట


నగదు అపహరించిన నిందితుల ఊహా చిత్రాలు

తుని: తొండంగి మండలం బీచ్ రోడ్డులో పైడికొండ సచివాలయానికి సంబంధించి నగదు చోరీ చేసిన నిందితుల కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్టు తుని రూరల్ సీఐ సన్యాసిరావు గురువారం తెలిపారు. బుధవారం పైడికొండ సచివాలయానికి చెందిన సిబ్బంది పింఛన్ సొమ్మును పెరుమాళ్లపురం కెనరా బ్యాంకు నుంచి రూ.11.42 లక్షలు డ్రా చేసి తీసుకువస్తుండగా వేమవరం సమీపంలో ఇద్దరు వ్యక్తులు మోటారుసైకిల్‌పై వచ్చి బండి నడుపుతున్న వ్యక్తిపై కర్రతో దాడి చేసి నగదుతో పరారీ అయిన సంగతి తెలిసిందే. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బీచ్ రోడ్డులో ఉన్న సీసీ ఫుటేజ్ ద్వారా నిందితులను గుర్తించామన్నారు. వీరు ప్రయాణించిన మోటారు సైకిల్‌తో పాటు నిందితుల ఊహా చిత్రాలను పోలీసులు విడుదల చేశారు. వీరు అద్దరిపేట వైపు వెళ్లినట్టు ఫుటేజ్‌లో నిర్ధారించామని, నిందితుల ఆచూకీ తెలిపిన వారికి రూ.20 వేలు నగదు బహుమతిని ప్రకటించారు. సమాచారం తెలిపిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. వివరాలు తెలిసిన వ్యక్తులు తొండంగి ఎస్సై 9440904847, తుని సీఐ 9440796531, పెద్దాపురం డీఎస్పీ 9440796508 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

మైక్ సెట్ వితరణ


మండపంలో మైక్ సెట్ బహూకరిస్తున్న దొంగబాబు

శంఖవరం: మండపం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయానికి తుని నాసా స్వచ్ఛంద సంస్థ సభ్యుడు వేల్పుల దొంగబాబు మైక్ సెట్‌ను గురువారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి తన వంతు సహాయంగా ఈ పరికరాలు అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పుల శ్రీనువాస్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యదేవుని నిత్య కల్యాణం


సత్యదేవుడు అమ్మవార్లకు కల్యాణం నిర్వహిస్తున్న పండితులు


జస్టిస్ ఆకుల వేంకట శేషసాయికి వినతి పత్రం అందచేసిన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ సభ్యులు

అన్నవరం: రత్నగిరివాసుడు సత్యదేవుని కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్ల నిత్య కల్యాణం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటలకు సత్యదేవుడు, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా మండపానికి తీసుకువచ్చి, కల్యాణ వేదికపై ప్రతిష్ఠించి పూజలు చేశారు. అనంతరం పరిచారకులు యడవిల్లి ప్రసాద్, వ్రతపురోహిత సంఘం అధ్యక్షుడు రవి శర్మ, పురోహితులు కొంపెల్ల మూర్తి, పాలంకి పట్టాభి, స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. 20 జంటలు స్వామివారి నిత్యకల్యాణంలో పాల్గొన్నారు. స్వామివారి కల్యాణాన్ని యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. సత్యదేవుడిని గురువారం 25 వేల మంది భక్తులు దర్శించి పూజలు చేశారు. స్వామివారి వ్రతాలు 2,500 జరిగాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.25 లక్షల ఆదాయం సమకూరింది.

కోర్టులో మౌలిక వసతులు కల్పించాలి

అన్నవరం: రెండో తరగతి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులు, మండల లీగల్ సర్వీస్ అథారిటీ (లోక్ అదాలత్)లలో కోర్టుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ కాకినాడ జిల్లా కమిటీ సభ్యులు అన్నవరం వచ్చిన రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వేంకట శేషసాయిని కోరారు. గురువారం రాత్రి రత్నగిరికి విచ్చేసిన జస్టిస్ ఆకుల వేంకట శేషసాయికి ఈ మేరకు వినతిపత్రం అందచేసినట్టు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ కాకినాడ జిల్లా సభ్యులు పెన్మత్స రామచంద్రరాజు, రాగాల ఉమామహేశ్వర రావు, ప్రత్తి మల్లేశ్వరరావు తెలిపారు.

అంగన్‌వాడీల ధర్నా

తుని: మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు గురిచేస్తున్న నిందితుడిని అరెస్టు చేయాలని అంగన్‌వాడీ వర్కర్లు డిమాండ్ చేశారు. గురువారం తుని అర్బన్ ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్ల అసోసియేషన్ నాయకులు ఆర్.సుబ్బలక్ష్మి, వై.ధనలక్ష్మి మాట్లాడుతూ నిందుడిని అరెస్టు చేయాలని 50 రోజులుగా రెజ్లర్లు పోరాడుతున్న కేంద్ర ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయమన్నారు. బాధిత మహిళలకు న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. అంగన్‌వాడీలు కె.లోవరత్నం, కుమారి, దుర్గా భవాని, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆక్రమణను అడ్డుకున్న అధికారులు


ఆక్రమణ స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

గండేపల్లి: నీలాద్రిరావుపేట పరిధిలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా చేపడుతున్న నిర్మాణ పనులను అధికారులు గురువారం అడ్డుకున్నారు. స్థానిక గోకవరం రోడ్డులోని పుష్కర ఎత్తిపోతల ప్రధాన కాలువకు(పుష్కర కాలువ) సంబంధించి సర్వే నంబర్ 169బై బీలో జల వనరులశాఖ భూమి కాలువ కుడి గట్టును జగ్గంపేటకు చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించి ఆ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించేందుకు పునాది తీస్తుండగా ఆ పనులను నిలిపివేసినట్టు పుష్కర డీఈ టి.శ్రీనివాస్ తెలిపారు. ఈ స్థలాన్ని సంబంధించి గతంలో పంచాయతీ, రెవెన్యూ అధికారులు సమగ్ర సర్వే చేసి సరిహద్దులు తెలిపినప్పటికి ఆక్రమణదారులు హద్దులు తొలగించి ప్రభుత్వ భూమిని కలుపుకోవాలని ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. వారిపై చర్యలు చేపట్టామని జేఈ వై.జగదీష్ తెలిపారు. ఆ స్థలంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన, వాటిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన శాఖపరంగా చర్యలు చేపడతామన్నారు.

సత్యదేవుని వ్రతకథ, ఆలయ చరిత్ర తెలిపే చిత్రాలు ఏర్పాటు


వ్రతకథల తైలవర్ణచిత్రాల ఫొటోలను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

అన్నవరం: సత్యదేవుని ఆలయ చరిత్ర, వ్రత కథ, దాని విశిష్టతను వివరిస్తూ చిత్రీకరించిన 30 తైలవర్ణ చిత్రాలను భక్తులు తిలకించేలా స్వామివారి ఆలయంలోని ఏర్పాటు చేస్తున్నారు. ఈ చిత్రాలను పదేళ్ల క్రితమే రూపొందించారు. గోడౌన్‌లో ఉన్న వాటిని ఈఓ చంద్రశేఖర్ అజాద్ బయటకు తీయించి, అందమైన ఫ్రేమ్‌లు కట్టించారు. వాటిని పట్టించుకోకపోవడంతో సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫొటోలు ఏర్పాటు చేయించే బాధ్యతను వ్రతపురోహిత సంఘం అధ్యక్షుడు రవిశర్మకు అప్పగించారు. దీంతో గురువారం నుంచి ఈ ఫొటోలను వ్రతమండపంలో ఏర్పాటు చేస్తున్నారు.

GENERAL PUBLICATION
... SHRIRAM FINANCE LIMITED ... General Public
... Smt. THOTTIPUDI VENKATA LAVANYA, W/o. Nageswara Rao ...
SCHEDULE: ...
ITEM NO. 1: ...
ITEM NO. 2: ...
G.S.M.N. SWAMY, ... G.A.B.S. JYOTHI, ...
Kakinada ... KAKINADA